బ్యాంకర్లు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

• **కలెక్టర్ సంతోష్**

గద్వాల, సెప్టెంబర్ 18 : బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ధేశించిన లక్ష్యాలను సాధించేందుకు అన్ని రంగాల్లో రుణాలను లక్ష్యం మేరకు అందించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ సం తోష్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో డీసీసీ, డీఎల్ఆర్సీ, జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంట రుణాలు మాఫీ అయిన రైతులకు త్వరగా కొత్త రుణాలు మంజూరు చేసి చేయూత నివ్వాలన్నారు. నిర్ధేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకర్లు పంట అనుబంధ రుణాలు, ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్యతరహా, విద్యా, గృహ రుణాలతోపాటు ఇతర ప్రాధాన్యత రుణాలు అర్హులైన పేదలకు మంజూరు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న యూసీలను వెంటనే క్లియర్ చేసి ఎస్సీ విద్యార్థులకు కొత్త రుణాలు అందించాలన్నారు. ఇచ్చిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యావన శాఖలకు వ్యవసాయ మౌలిక సదుపాయాల కింద రుణాలు మంజూరు చేయాలన్నారు. చేనేత రంగానికి రుణాలు అందించే దిశగా బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని సూచించారు. పంట రుణమాఫీ కోసం వచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా బ్యాంకర్లు, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు సమన్వయంతో వారికి సహకరించాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించే దిశగా గ్రామాల్లో ఫైనాన్షియల్ లిటరసీ క్యాంపులు నిర్వహించి బ్యాంకు రుణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రాధాన్యత రంగానికి లక్ష్యానికి అనుగుణంగా 16.82శాతం రుణాలు అందించగా ప్రాధాన్యేతర రంగానికి 30శాతం రుణాలు అందించినట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లాలోని 100మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కామన్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ ఆమోదం తెలిపి అందుకు సంబంధించిన పోస్టర్‌ను బ్యాంకర్లతో కలిసి ఆవిష్కరించారు. మహిళా శక్తి కింద 20మందికి మీ-సేవ కేంద్రాలు, పీఎం ఈజీసీ ద్వారా మోడల్ సీఎస్‌సీ కేంద్రాలుగా మార్చడానికి డీఆర్‌డీవోను ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీవో నర్సింగరావు, ఎల్‌డీఎం అయ్యపురెడ్డి, నాబార్డ్ డీడీఎం మనోహర్‌రెడ్డి, బ్యాంక్ మేనేజర్లు అధికారులు పాల్గొన్నారు.

దవాఖానలను అందుబాటులోకి తీసుకురావాలి

• **బీఆర్ఎస్వీ జిల్లా నేత కురువ పల్లయ్య**

డీఎంహెచ్‌వోకు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్వీ జిల్లా నేత కురువ పల్లయ్య

అయిజ, సెప్టెంబర్ 18 : అయిజ పట్టణంలోని 30పడకల దవాఖానతోపాటు అలంపూర్ చౌరస్తాలోని 100 పడకల దవాఖానలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని బీఆర్ఎస్వీ జిల్లా నేత కురువ పల్లయ్య డీఎంహెచ్‌వోను కోరా రు. జిల్లాకేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో బుధవారం పల్లయ్య వినతిపత్రం అందజేశారు. అయిజ పట్టణంలో ప్రస్తుతం కొనసాగుతున్న 6 పడకల దవాఖానతో రోగులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారని, పీహెచ్‌సీలో అదనపు వైద్యులు నియమించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. 30పడకల అదనపు భవనం పూర్తిచేసి, అదనపు వైద్య సిబ్బందిని నియమించి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. అలాగే అలంపూర్ చౌరస్తాలోని 100 పడకల అందుబాటులో ఉన్నప్పటికీ వైద్య సిబ్బందిని ని యమించి వైద్య సేవలు కొనసాగించాలన్నారు. ప్రస్తుతం 100 పడకల దవాఖా న సేవలు అందించకపోవడంతో సామగ్రి పనికిరాకుండా పోతుందన్నారు. త్వరగా అయిజ, అలంపూర్ చౌరస్తాలో వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు విద్యార్థినుల ఎంపిక

పోటీలకు ఎంపికైన శైలజ, స్వరూపను శాలువాతో సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గోపాల్‌పేట, సెప్టెంబర్ 18 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, 17 బాల, బాలికలకు మండల స్థాయి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు, ఎంపికలు నిర్వహించారు. పోటీలను ఎంఈవో శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహానంది, డీసీఈబీ కార్యదర్శి చంద్రశేఖర్ ప్రారంభించారు. పోటీల్లో మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. సబ్ జూనియర్స్ విభాగంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన శైలజ, స్వరూప జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన వీరిని హెచ్‌ఎం రమాకాంత్, ఉపాధ్యాయులు అభినందించి, శాలువాతో సన్మానించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఉద్యాన కళాశాల విద్యార్థులు

పెద్దమందడి, సెప్టెంబర్ 18 : జిల్లాకేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడాప్రాంగణంలో ఈనెల 12వ తేదీన అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ ఎంపిక పోటీల్లో మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చి సౌత్‌జోన్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు అథ్లెటిక్స్ పోటీలకు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. అండర్-20 విభాగంలో 400మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం, అండర్-18 విభాగంలో హరి నిరంజన్ 600మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికైన వీరు హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో 19,20 తేదీల్లో జరిగే సౌత్‌జోన్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరిని అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో ఓఎస్‌ఏ డాక్టర్ రాజశేఖర్, ఓఏఎం డాక్టర్ సహానాజ్, ఫిజికల్ డైరెక్టర్ మహేశ్, విద్యార్థులు ఉన్నారు.

క్రీడలతోనే శారీరక దృఢత్వం

ఆత్మకూరు, సెప్టెంబర్ 18 : క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయని ఎంఈవో భాస్కర్‌సింగ్ అన్నారు. బుధవారం స్థానిక జాతర మైదానంలో మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపిక పోటీలను ని ర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చదువుతోపాటు విద్యార్థులు ఆటలపై కూడా దృష్టిసారించాలని జీహెచ్‌ఎం బాలరాజు అన్నారు. క్రీడల్లో ఉత్తమంగా రాణించి పాఠశాలలకు, పుట్టిన ఊరికి పేరు తీసుకరావాలని జీహెచ్‌ఎం విష్ణువర్ధర్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అండర్ -14, 17 విభాగంలో బాలుర, బాలికలు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లాస్థాయి క్రీడాపోటీలకు పంపించనున్నట్లు ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకట్ చెప్పారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం అనంతరామ్, పీఈటీలు, ఆయా పాఠశాలల ఉపాధాయులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆదుకోవాలి

తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మేదరి కులస్తులు

ఆత్మకూరు, సెప్టెంబర్ 18 : మేదరి కులస్తులను ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఆదుకోవాలని మం డల మేదరి కులస్తుల సంఘం ప్రతినిధులు కోరారు. బుధవారం వెదురు దినోత్సవం పురస్కరించుకొని వారు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తాసీల్దార్ రాజు, కమిషనర్ నాగరాజుకు వినతిపత్రాలు అందజేశారు. వెదురు ఉత్పత్తుల విక్రయాలకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని, మేదరి కులస్తులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, వ్యాపారాల నిర్వహణకు సబ్సిడీ రుణాలను ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మేదరి మహేంద్ర సంఘం ఆత్మకూరు అధ్యక్షుడు తోకలి శ్రీనివాసులు, నాగేశ్, నారాయణ, కృష్ణయ్య, కాంతు, మహేశ్, నరేందర్, రవి, రాము, ఉషన్న, మన్యం, వెంకటేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

సీఎం సహాయనిధికి ప్రధానోపాధ్యాయుడి విరాళం

• **రూ.50వేలు కలెక్టర్ అందజేత**

వరద బాధితుల కోసం కలెక్టర్‌కు రూ.50 వేలు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు

గద్వాల, సెప్టెంబర్ 18 : వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయనిధికి తుపత్రాల యూపీఎస్ ప్రధానోపాధ్యాయుడు, మాస్టర్ మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్ రవీంద్ర రూ.50వేల విరాళాన్ని బుధవారం కలెక్టర్ సంతోష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తు సంభవించిన సమయంలో మానవత దృక్పథంతో ఆపదలో ఉన్న వారికి తన వంతు సాయం అందించడంలో రవీంద్ర లాంటి వారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని వరదబాధితులకు సహాయం అందించాలని సూచించారు. వరద బాధితులకు విరాళాలు అందించడంపై రవీంద్రను కలెక్టర్ అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి తన వంతు సాయం అందించాలనే ఆలోచనతో సీఎం సహాయనిధికి విరాళం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈవో రవీంద్ర, సెక్టోరియల్ అధికారి హంపయ్య, ఉపాధ్యాయులు సమరసింహారెడ్డి, షెక్షావలి మాస్టర్ జ్ఞానాదిత్య తదితరులు పాల్గొన్నారు.

పాత పనులకే శంకుస్థాపనలా ?

• **మాజీ ఎంపీపీ కృష్ణానాయక్**

ఖిల్లాఘణపురం, సెప్టెంబర్ 18 : పాత పనులకే శంకుస్థాపనలా అని మాజీ ఎంపీపీ కృష్ణానాయక్ అన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి బీటీ రోడ్డు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. దీనిపై మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎంపీపీ కృష్ణానాయక్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోనే ఖిల్లాఘణపురం నుంచి కొత్తపల్లి తండా వరకు 7.2కిలోమీటర్లు డబుల్ రోడ్డు బీటీ మరమ్మతుల పనులకు 2022 నవంబర్ 22న మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి రూ.6.60కోట్ల నిధులు మంజూరు చేయించారని గుర్తుచేశారు. ఈ పనులకు కాంట్రాక్టర్ భాను ప్రకాశ్ టెండర్ వేయగా ఆ పనులకు నిధులు ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు మంజూరు చేయించినట్లు శిలాఫలకం వేసి ఫొటోలు దిగుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు అవుతున్నా ఇప్పటివరకు ఒక్క కొత్త రోడ్డుకు కూడా నిధులు మంజూరు చేయించలేదని, గత ప్రభుత్వంలో మాజీ మంత్రి తెచ్చిన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కొత్త పనులు మంజూరు కోసం ప్రయత్నం చేసి అభివృద్ధిపైనా దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులు మిగిలిపోయాయని చిత్తశుద్ధి ఉంటే ఈ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మీరు కానీ, మీ నాయకులు నాతో వస్తే మిగిలిన పనులు చూపిస్తానని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ కృష్ణానాయక్, బీఆర్ఎస్ నాయకులు

బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఖిల్లాఘణపురం, సెప్టెంబర్ 18 : మండలంలో పలు బీటీరోడ్ల నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నుంచి ఖిల్లాఘణపురం వెళ్లే ప్రధాన రహదారి, ఖిల్లాఘణపురం నుంచి కొత్తపల్లి తండా వరకు 7.2కిలోమీటర్ల మేర రోడ్డు భవనాల శాఖ నిధులు రూ.6.60కోట్లతో బీటీరోడ్లు నిర్మించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు సాయిచరణ్‌రెడ్డి, విజయ్‌కుమార్, రమేశ్, శ్యామరాజు, వెంకటయ్య, వెంకట్రావు, మురళీధర్‌రెడ్డి, ప్రకాశ్, లింగస్వామి, సతీశ్, శ్రీను, యాదయ్య, బాలకిష్టారెడ్డి, రామకృష్ణారెడ్డి, రవినాయక్, శ్యాం, దేవిజనాయక్, బాబు, శ్రీరాములు, రమేశ్, పాషా, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

'ముక్తిభారత్ అభియాన్'ను సమర్థవంతంగా నిర్వహించాలి

• **అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు**

గద్వాల, సెప్టెంబర్ 18 : మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో మహిళా శిశు సంక్షేమశాఖ, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నషాముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల గురించి పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులతో క్లబ్‌ను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటైన విద్యార్థులను గుర్తించి చికిత్స అందించాలన్నారు. ఆ తర్వాత వారికి పునరావాస కేంద్రాల ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించి వారిని వారి కుటుంబాల వద్దకు పంపించాలన్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టే విషయంలో ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. పాన్, గుట్కా వంటి దుకాణాలు పాఠశాల, కళాశాలలకు కనీసం 100మీటర్ల దూరంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు సుధారాణి, సత్యనారాయణ, ఎస్తేరిరాణి, డాక్టర్ రాజు, నర్సింహ సీడీపీవోలు సుజాత, వెంకటేశ్వరి, నాగరాణి పాల్గొన్నారు.

పెండింగ్ పాఠ్యపుస్తకాలు విడుదల చేయాలి

గద్వాల,సెప్టెంబర్ 18 : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పెండింగ్‌లో ఉన్న పాఠ్యపుస్తకాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో పాటు సంఘం నాయకులు బుధవారం అదనపు కలెక్టర్ నర్సింగరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం ఎనిమిది ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయని, విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందకపోవడంతో విద్యార్థుల చదువు ముందుకు సాగడం లేదన్నారు. గట్టు జూనియర్ కళాశాలలో సైన్స్ చదివే విద్యార్థులకు ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు అందలేదన్నారు. అయిజ జూనియర్ కళాశాలలో ఫస్టియర్ అర్థ, వృక్షశాస్త్రం పుస్తకాలు రాలేదని, అలాగే 60శాతం సెకండియర్ విద్యార్థులకు వాణిజ్యశాస్త్ర పుస్తకాలు రాలేదని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీసీ ఇంగ్లిష్ మీడియం పుస్తకాలు తక్కువగా ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో 30శాతంకు పైగా ఆంగ్ల మాధ్య విద్యార్థులకు పుస్తకాలు అం దలేదన్నారు. అధి కంగా ఆంగ్ల మాధ్య పుస్తకాల కొరత కళాశాలల్లో ఉందని వెంటనే పెండింగ్‌లో ఉన్న పాఠ్యపుస్తకాలను వెంటనే పంపిణీ చేయాలని లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రశాంత్, రియాన్, కార్తీక్, నరేశ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు

డీజే తెచ్చిన తంటా

• **9 మందిపై కేసు నమోదు**

అయిజ, సెప్టెంబర్ 18 : డీజే తెచ్చిన తంటా పోలీసులకే సవాల్‌గా మారింది. ప్రభుత్వం, పోలీస్ అధికారుల నిబంధనలు తుంగలో తొక్కి డీజేతో గణపతి నిమజ్జనానికి బయలుదేరిన నిర్వాహకులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణ పోలీసులకు కంటిమీద కునుకులేకుండా పోయింది. శాంతియుత వాతావరణంలో జరగాల్సిన నిమజ్జనం పోలీసులు, గణేశ్ మండప నిర్వాహకుల మధ్య ఘర్షణకు కారణమైంది. ఈనెల 15వ తేదీన మండలంలోని ఉప్పల గ్రామంలో గణేశ్ నిమజ్జన శోభాయాత్ర మండలంలో వైరల్‌గా మారింది. ఆదివారం మండలంలోని ఉప్పల గ్రామంలో నిమజ్జన శోభాయాత్ర చేపట్టారు. డీజేకు అనుమతులు లేవని పోలీస్ అధికారులు ముందస్తుగానే హెచ్చరికలు జారీ చేశారు. డీజేతో శోభాయాత్ర చేపట్టడంతో గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో గ్రామానికి చేరుకున్న పోలీసులు నిర్వాహకులు, భక్తుల వద్ద నుంచి మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఎవరో ఫిర్యాదు చేస్తే మా ఊరేగింపును అడ్డుకోవడం సమంజసంగా లేదని పోలీసులతో నిర్వాహకులు వాగ్వివాదానికి దిగారు. దీంతో ఎస్సై జిల్లా పోలీస్ అధికారులకు సమాచారం అందించడంతో మరింత పోలీస్ సిబ్బంది గ్రామానికి చేరుకొని నిర్వాహకులు, భక్తులపై లాఠీచార్జి చేసినట్లు సమాచారం. వివిధ మండలాలకు చెందిన ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉప్పలకు చేరుకుని బందోబస్త్ ఏర్పాటు చేశారు. శోభాయాత్రలో పోలీసులతో వాగ్వివాదానికి దిగిన కొందరిపై కేసు నమోదు చేశారు.

పలువురిపై కేసులు

ఉప్పల గ్రామంలో ఈనెల 15వ తేదీ ఆదివారం జరిగిన నిమజ్జన శోభాయాత్రలో పోలీస్ విధులకు ఆటంకం కలిగించడంతోపాటు నిబంధనలు అతిక్రమించిన 9మందితో పాటు మరి కొంతమందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయ్ భాస్కర్ తెలిపారు. డీజే వినియోగించడంతోపాటు విధి నిర్వహణలో ఉన్న పోలీసులతో వాగ్వివాదానికి దిగిన నర్సింహులు, రాజు, ఉపేంద్ర, లింగం వీరేశ్, కురువ రాంబాబు, జమ్మన్న, రవిగౌడ్, ఓ మహిళతోపాటు మరి కొందరిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 12 మందికి జరిమానా

అలంపూర్, సెప్టెంబర్ 18 : అలంపూర్ మున్సిఫ్ కోర్టులో జడ్జి డ్రంకెన్ డ్రైవ్ పట్టుబడిన 12మందికి జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.2000 చొప్పున జరిమానా విధించినట్లు ఇన్‌చార్జ్ ఎస్సై భాషా తెలిపారు. గతంలో అలంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన కేసుల్లో బుధవారం అలంపూర్ కోర్టులో నిందితులను హాజరు పర్చగా జడ్జి పైవిధంగా తీర్పు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు.

మెరుగైన ఫలితాల సాధనకు ప్రణాళిక రూపొందించాలి

• **డీఐఈవో అంజయ్య**

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 18 : విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రణాళికను రూపొందించుకోవాలని డీఐఈవో అంజయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ప్రతి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ఆయా సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కళాశాలలోని రికార్డులను తనిఖీ చేసి నిర్వహణ చాలా బాగుందని చెప్పారు. బోధన సంబంధించిన పలు అంశాల్లో సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య, అధ్యాపకులు ఉన్నారు.

తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈవో

అంగన్‌వాడీల్లో అన్నప్రాసన, అక్షరాభ్యాసం

వనపర్తిలో చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న దృశ్యం

కొత్తకోట,సెప్టెంబర్ 18 : మండలంలోని కనిమెట్ట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-3లో పోషణ్ అభియాన్‌లో భాగంగా అంగన్‌వాడీ టీచర్ సువర్ణ ఆధ్వర్యంలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, పరశురాం, అంగన్‌వాడీ ఆయాలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

వనపర్తి పట్టణంలో..

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 18 : జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రాన్ని వివిధ రంగుల పూలతో అలంకరించి చిన్నారులకు అన్నం, బాలామృతం పెట్టి అన్నప్రాసనం చేశారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు జ్యోతి, సూపర్‌వైజర్ భారతి అన్నప్రాసనం నిర్వహించారు.

స్వచ్ఛతా హీ సేవలో భాగస్వాములవుదాం

పాన్‌గల్, సెప్టెంబర్ 18: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీడీవో రఘురాములు, కాంగ్రెస్ నాయకులు విష్ణు అన్నారు. మండలంలోని కేతేపల్లి, తెల్లరాళ్లపల్లి, తెల్లరాళ్లపల్లి తండాలో బుధవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, ప్రతిజ్ఞ, మానవహారం నిర్వహించి అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పరశురాములు, కుర్మన్న, బాల్యానాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ బీరయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, సెప్టెంబర్ 18 : మండలంలోని వివిధ గ్రామపంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వం ఆమలు చేస్తున్న స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉండవెల్లిలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

ఎస్వీఎస్ కళాశాలలో మెడికల్ ఎగ్జిబిషన్

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 18 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో మెడికల్ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు ఎస్వీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ రోహిత్ దీక్షిత్ బుధవారం ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 20నుంచి 23వ తేదీ వరకు ఉదయం 9:30 నుంచి 4గంటల వరకు ఎగ్జిబిషన్ ఉంటుందని, పాఠశాలలకు చెందిన 8, 9, 10వ తరగతి విద్యార్థులు, ఇంటర్ , డిగ్రీ, బైపీసీ సంబంధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు ఇతర ఇతర సిబ్బంది హాజరవ్వాలని కోరారు. ఈ నాలుగు రోజుల పాటు ఎగ్జిబిషన్ ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొని స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తులు ఆహ్వానం

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 18 : అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా అర్హత కలిగిన వయోవృద్ధుల సంస్థలకు అందించే పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తుందని జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. అక్టోబర్ 10న ప్రభుత్వం పురస్కారాలను అందజేయనున్నదని అందుకు వనపర్తి జిల్లాలోని అర్హులైన వయోవృద్ధుల సంస్థలు ఈనెల 25వ తేదీలోగా హైదరాబాద్‌లోని నల్లగొండ క్రాస్ రోడ్డు బస్‌స్టాప్ పక్కనున్న దివ్యాంగుల సంక్షేమ భవన్‌లో సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అప్లికేషన్ ఫారంలు www.wdsc.telangana వెబ్‌సైట్ నుంచి పొందాలని సూచించారు. వివరాలకు 96523 94751, 040-245590480 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

బ్యాంకింగ్ సేవలపై అవగాహన సదస్సు

గట్టు, సెప్టెంబర్ 18 : రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ సహకారంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్‌మేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆర్‌డీవో యశ్వంత్ అధ్యక్షతన బ్యాంకింగ్ సేవలపై అవగాహన సమావేశాన్ని మాచర్లలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆంజనేయులు బ్యాంకింగ్ సేవలను వివరించారు. అదేవిధంగా నగదు రహిత లావాదేవీలు జరిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ స్కీంలను కూడా తెలియచేశారు. కార్యక్రమంలో శివకృష్ణ, చాంద్‌పాషా, వీవోఏ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తి విద్యాకోర్సులతో ఉపాధి అవకాశాలు

పాన్‌గల్, సెప్టెంబర్ 18 : వృత్తి విద్యాకోర్సులతో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉంటాయని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహానంది, జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. మండలకేంద్రంలో ఉన్నత పాఠశాలను పరిశీలించి ఒకేషనల్ ఎడ్యుకేషనల్ విభాగాలకు సంబంధించిన కంప్యూటర్లు, అగ్రికల్చర్ కిట్లు అందించారు. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఆనంద్, కాంప్లెక్స్ పాఠశాలల హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

అలంపూర్, సెప్టెంబర్ 18 : మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు సమయపాలన పాటించాలని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ సూచించారు. అలంపూర్ పట్టణంలో బుధవారం తెల్లవారుజామున పారిశుధ్య కార్మికులతో సమావేశాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ నిర్వహించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సామేలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ప్రారంభమైన డీఈడీ పరీక్షలు

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 18: జిల్లా కేంద్రంలో బుధవారం డీఈడీ సెకండియర్ వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈనెల 18 నుంచి 24వ తేదీ వరకు పరీక్షలు కొనసాగుతాయని జిల్లా పరీక్షల విభాగాధిపతి గణేశ్‌కుమార్ చెప్పారు. జిల్లా కేంద్రంలోని లిటిల్ బర్డ్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ శంకరయ్య, డిపార్ట్‌మెంటల్ అధికారి మూర్తి, బాలనాగయ్య తదితరులు ఉన్నారు.

నీటిఎద్దడి తీర్చాలి

• **మాజీ ఎంపీటీసీ హన్మంతు**

అమరచింత, సెప్టెంబర్ 18 : పక్కనే కృష్ణమ్మ పరుగులు పెడుతున్నా తమ గ్రామంలో వారం రోజులుగా మంచినీటి ఎద్దడి నెలకొందని, వెంటనే నీటి ఎద్దడిని తీర్చాలని మండలంలోని నందిమల్ల మాజీ ఎంపీటీసీ హన్మంతు ఎంపీడీవో శ్రీనివాసులును కోరారు. స్వచ్ఛతా హీ కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించగా ఎంపీడీవో శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ హన్మంతు మాట్లాడుతూ ఇప్పటికే నాలుగు రోజులుగా మంచినీటి ఎద్దడి నెలకొనగా, మూడు రోజులు వరుసగా సెలవులు రావడంతో మొత్తం వారం రోజులుగా సమస్య మరింత పెరిగిందని ఎంపీడీవోకు వివరించారు. దీంతో స్పందించిన ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి వెంకటపతిరాజును పిలిచి మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో చేపట్టిన స్వచ్ఛతా హీ కార్యక్రమంలో చైర్‌పర్సన్ మంగమ్మతో పాటు కమిషనర్ నూరుల్‌నదీబ్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.